01ATP01.qxd:01ATP01.qxd 02/10/22 11:02 PM Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 02 అక్టోబర్ 2022 | పేజీలు : 04


# స్కిల్‌హబ్‌లతో యువతకు ఉపాధి అవకాశాలు

-స్కిల్‌హబ్‌ను ప్రారంభించిన కలెక్టర్, ఎంఎల్‌సి



స్కిల్‌హబ్ ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎంఎల్‌సి



మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఇక్బాల్

హిందూపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

స్కిల్‌హబ్‌లతో యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా వుంటాయని సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ తెలిపారు. శనివారం హిందూపురం పట్టణంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో స్కిల్‌హబ్‌ను కలెక్టర్, ఎంఎల్‌సి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంప్లాయిమెంట్ కింద నిరుద్యోగులందరికి ఉపాధి కల్పించడంలో భాగంగా ప్రభుత్వం అన్ని రకాలుగా చొరవ తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగానే గ్రామ సచివాలయాలు, హెల్త్ క్లీనిక్‌లు, రైతు భరోసా కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు, మిల్క్ కూలింగ్ యూనిట్లతో గ్రామాల్లో అనేక రకాలుగా ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. అంతేకాకుండా కళాశాలల్లో, యూనివర్సిటీల్లో విద్యార్థులు వివిధ రకాల కోర్సులు చేస్తున్నా ఉద్యోగానికి పనికివచ్చే నేర్పరితనం స్కిల్స్ ఇవ్వడంలో వెనుకబడి వున్నామన్నారు. అవసరమైతే సప్లిమెంట్స్ అందించడం కోసం స్కిల్‌హబ్‌లు, స్కిల్ కాలేజీలు, యూనివర్సిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నూతన విద్యా విధానం కింద అందరికి ఇంటర్‌షిప్ ప్రోగ్రాంలు 8నెలల పాటు అందరూనేర్చుకునే విధంగా చేయడం జరిగిందని ఈ ఇంటర్‌షిప్ ప్రోగ్రాంలు అన్ని దేశాల్లో వున్నాయన్నారు. ఐదారేళ్ల అనంతరం కళాశాలల్లో పాలిటెక్నిల్‌లో, యూనివర్సిటీల్లో చేసే కోర్సుల్లో అంతర్‌భాగంగానే స్కిల్ డవలప్‌మెంట్ కోర్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. స్కిల్‌హబ్స్‌లో కూడా ప్రతి నియోజకవర్గంలో ఏ రకమైన పరిశ్రమలు వున్నాయో చూసి వాటికి అనుగుణంగా కోర్సులు రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. తద్వారా స్థానికంగానే వంద శాతం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ మాట్లాడుతూ ప్రస్తుత జనరేషన్‌లో పారిశ్రామిక మరియు సాఫ్ట్‌వేర్ సంస్థల అవసరాల దృష్ట్యా విద్యార్థులు నూతన ఆలోచన దోరణి అలవర్చుకుని నూతన ఆవిష్కరణకు దగ్గరగా భవిష్యత్తును తీర్చిదిద్దుకునే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగశాతాన్ని పూర్తిగా పారద్రోలాలనే సంకల్పానికి ప్రతిరూపంగా స్కిల్‌హబ్‌లు తీర్చిదిద్దుకున్నాయన్నారు. అనంతరం స్కిల్‌హబ్ ఏర్పాట్ల పనితీరు, వాటి ప్రయోజనాలను విద్యార్థులతో ఎంఎల్‌సి ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్‌లో మెగా గృహ ప్రవేశం

- ఆలమూరు లే అవుట్‌లో కనీసం రెండు వేల ఇళ్లను పూర్తి చేయండి- జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్‌నాగలక్ష్మి

అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

డిసెంబర్ మూడో వారంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించుకోనున్న మెగా గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆలమూరు లే అవుట్‌లో కనీసం రెండు వేల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో హౌసింగ్‌పై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా ఆప్షన్ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. లే అవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలతో పాటూ మంచి నీటి వసతి, విద్యుత్ సరఫరా వంటిమౌలిక వసతుల కల్పన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆన్సెట్ సీఈఓ కేశవనాయుడు, ఆర్డిఓ మధుసూధన్, పంచాయితీరాజ్ ఎస్ఈ భాగ్యరాజ్, విద్యుత్ శాఖ ఎస్ఈ నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాస్‌బాషా, తహశీల్దారు శ్రీధర్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ముఖ్యమంత్రి పనిచేస్తున్నాడు

- వైఎస్సార్ చేయూతలో స్పష్టం చేసిన దుద్దుకుంట



లబ్ధిదారులకు చెక్కును అందచేస్తున్న ఎంపి, ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న దుద్దుకుంట

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించిన హామీలకు కట్టుబడి అహర్నిషలు పనిచేస్తూ రాష్ట్రాన్ని పురోగమణ దిశగా ముందుకు తీసుకువెళుతున్నాడని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంలో ఓడీచెరువు మండలానికి ముఖ్యమంత్రి విడుదల చేసిన 3వ విడత వైఎస్సార్ చేయూత పథకం చెక్కులను శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందచేశారు. మండలానికి 3వ విడతలో 3009 మంది లబ్ధిదారులకు రూ 56418750 కోట్లు నిధులను ముఖ్యమంత్రి వారి ఖాతాల్లోకి జమచేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకూ 3 విడతల్లో రూ 50 వేల పైచిలుకు ఆర్థిక సాయాన్ని లబ్ధిదారులకు అందచేసిన ఘనత తమకే దక్కిందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలను వారి ఇంటి ముంగిటకు చేరుస్తున్నామన్నారు. మహిళా సాధికారతే తమ ప్రభుత్వ ధ్యేయం అన్న లక్ష్యంతో అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, విద్యాకానుక వంటి పథకాలను అందచేస్తూ వారిని ఆర్థికంగా సామాజికంగా ముందుకు తీసుకుపోతున్నామన్న సంగతి అందరూ గుర్తెరిగి గమనించాలన్నారు. ఓడీచెరువు మండల వ్యాప్తంగా 10380 ఇళ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటికే 3250 ఇళ్ల మంజూరయ్యాయని వాటిని అర్హులై లబ్ధిదారులును గుర్తించి పంపిణీ చేసే ప్రక్రియను త్వరలోనే చేపడతామన్నారు. ఈ సందర్భంగా హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ముస్లిం మైనార్టీ వర్గానికి ప్రాధన్యతనిస్తూ దుల్హన్ పథకాన్ని ప్రవేశపెట్టి వారి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తుమ్మల పర్వీన్‌భాను, జడ్పీటిసి దామోదర్‌రెడ్డి, ఎంపిడిఓ పోలప్ప, తహశీల్దార్ శ్రీధర్, కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళ సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## "పచ్చ"నిపాలన కావాలంటే..

# "ఫంకా" పాలకులు పోవాలి

- నేరస్తుల చేతిలో రాష్ట్రపాలన శాపంగా మారింది..తమ్ముళ్లకోసం తగ్గేదేలేదు

- నార్శింపల్లిలో బాదుడేబాదుడు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధి



నార్శింపల్లిలో కాగడాలతో నిరసన తెలుపుతన్న మాజీ ఎమ్మెల్యే



ప్రజలకు కరపత్రాలు అందచేస్తున్న పార్థసారధి

గోరంట్ల, అక్టోబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో సుపరిపాలన కావాలన్నా పచ్చనిపాలనను మనం చూడాలన్నా ప్రస్తుతం వున్న వైసిపి ఫంకా పాలన దిగిపోవాలని పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె పార్ థసారధి పేర్కొన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా మండలంలోని నార్శింపల్లి పంచాయతీ గ్రామాలో ్ల శనివారం పెద్దఎత్తున నిరసన కార యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భగా ఆయనతో పాటు మండల కన్వీనర్ పులేరు సోమశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, సీనియర్ నాయకులు నీలకంఠారెడ్డి, మాజీ వైస్‌ఎంపిపి భాస్కర్‌రెడ్డి, చలమయ్యగారిపల్లి రామచంద్రారెడ్డి, వెంకటరంగారెడ్డి, మనోహర్, వెంకటరెడ్డి, నరేంద్రరాయల్, బొబ్బిలి రాము, భరత్, గంధం బాలాజి, మల్లాపల్లి ఫిరోజ్, స్థానిక నాయకులు రాజారెడ్డి, నాగరాజు, కోళ్లఫారం శ్రీనివాసులు, దేవరాజ్‌ల నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారధి నారి ్ంపల్లికి చేరుకోగానే స్థానిక ప్రజలు పెద్దఎత్తున డప్పువ్యాయిదాలు, బాణసంచా, పూలమాలలతో ఘనస్వాగతం పలుకుతూ ఇంటింటా మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో పార్టీ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందచేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం గ్రామ నడిబొడ్డున రచ్చకట ్ట వద్ద పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం పాలకులు రాక్షసపాలన చేపడుతున్నారని ప్రశ్నిస్తే ప్రతిపక్షనాయకులపై కేసులు, దాడులు చేపడుతున్నారని తెలుగుతమ్ముళ కోసం అర్ధరాత్రి సైతం అండగా నిలుస్తానని ఆయన మనోధైర్యాన్ని నింపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి అఖండ మెజార్టీ ఇవ్వాలన్నారు. ఫంకా పాలనను సాగనంపాలన్నారు. అనంతరం ఎర్రబల్లిలో ఆయన పర్యటించారు. ఈ కార్యక్రమంలో మండలపల్లి కన్నారెడ్డి, విక్రమ్, హరి, శ్రీనివాసులు, వెంకటేష్, ఆదినారాయణ, రమేష్, ప్రభుశంకర్, గౌనివారిపల్లి తిరుపాల్, సర్పంచు నరసింహామూర్తి పాల్గొన్నారు.

# హామీల అమలే లక్ష్యంగా పరిపాలన

- ఐదేళ్లు ప్రజలను మోసం చేసిన టీడీపీ, బిజెపి
- జగన్ సీఎంగా ఉన్నంత వరకు ఏ పథకమూ ఆగదు
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ



తోపుడు బండ్ల వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం , అక్టోబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగుతోందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదని చెప్పారు. శనివారం నగరంలోని 25వ డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్‌తో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి మూడేళ్లుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే అనంత వివరించారు. స్థానిక సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. పలు చోట్ల డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణాలు అవసరం ఉండడంతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను పక్కాగా అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రికి మాత్రమే దక్కుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా పురిశీలిస్తున్న పరిస్థితి ఉందన్నారు. గడపగడపకు వెళ్తున్న సమయంలో ఏ అవ్వను, ఏ తాతను, ఏ మహిళను అడిగినా ప్రభుత్వం పనితీరుపై సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కానీ ప్రతిపక్ష పార్టీలు మాత్రం నిత్యం విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నాయని విమర్శించారు. 2014లో టీడీపీ, బిజెపి కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయని, ఆ ఐదేళ్లు ఎందుకు హామీలను అమలు చేయలేకపోయారని ప్రశ్నించారు. ఆ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయన్నారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టుకోవడంలోనూ చంద్రబాబు విఫలమయ్యారని చెప్పారు. తాము ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే చివరకు కోర్టులకు వెళ్లి అడ్డుకునే పరిస్థితి ఉందన్నారు. పేద కుటుంబాలకు తోడుగా ఉండేందుకు వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీతోఫా పథకాలకు శ్రీకారంచుట్టినట్లు చెప్పారు. రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు అన్ని పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు.

# పారిశ్రామిక వాడతో అభివృద్ధి





మాట్లాడుతన్న ఏపీఐఐసీ చైర్మెన్ మెట్టు, ఎమ్మెల్యే కాపు

డి.హిరేహాళ్ అక్టోబరు 1 ప్రభాతవార్త

ప్రారిశ్రామిక వాడ ఏర్పాటుతో అన్ని రంగాలందు అభివృద్ధి సాధించ వచ్చని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఏపీఐఐసీ చైర్మెన్ మెట్లు గోవిందరెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం డి.హిరేహాళ్ మండలం మురడి శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో సోలార్ ప్రజెక్టు ఏర్పాటు విషయమై మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు, అధికారులు, వైకాపా శ్రేణులతో కలసి వారు రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోలార్ ఏర్పాటుకు 1500ల ఎకరాల భూమి అవసర ముందని భూలు ఇచ్చే అన్నదాతలకు సంవత్సరంకు ఎకరాకు రూ.30వేల లీజు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటుతో రైతులకు ఆదాయం, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మండలం అన్ని విదాల అభివృద్ధి జరుగుతందని వారు తెలిపారు. భూములిచ్చిన రైతులకు ఐదేళ్ళు తరువాత ఎకరాకు 5 శాతం లీజు పెంచడం జరుగుతుందని వారు తెలిపారు. మండల పరిధిలోని ఎం.హనుమాపురం, మురడి, దొడగట్ట, కాదలూరు, గొడిసెలపల్లి తదితర గ్రామల అన్నదాతలు ఈ అవగాహన సదస్సుకు వచ్చారు. ఈ సదస్సుకు కల్యాణదుర్గం ఆర్డీఓ నిషాత్‌రెడ్డి, తహాశిల్దారులు సుబ్రమణ్యప్రసాద్, మారుతి, డి.టి.బసవకుమార్, సర్పంచులు గంగన్న, సుదర్శన్‌రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి, సీనియర్ నాయకులు రహంతుల్లా, పద్మనాభరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు



రాష్ట ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న కలెక్టర్, ఎస్పీలు

అనంతపురం క్రైం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పర్యటన నిమిత్తం శనివారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్రఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్‌ని జిల్లా కలెక్టర్‌నాగలక్ష్మి, జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## డాక్టర్లతో ఎస్పీ పక్కీరప్ప సమావేశం

అనంతపురం క్రైం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛాంబర్‌లో వివిధ విభాగాలకు చెందిన స్థానిక డాక్టర్లతో సమావేశమయ్యారు. జిల్లాలోని కింది స్థాయి సిబ్బంది నుంచిపోలీసు అధికారుల్లో మానసికంగా దృఢంగా ఉండేలా చైతన్యం తీసుకొచ్చేలా ఈనెల 7వ తేది కార్యక్రమాన్ని నిర్వహించాలని చర్చించారు. నిత్యం విధుల్లో బిజీగా ఉన్న జిల్లా పోలీసుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

## ఎంపి ల్యాడ్స్‌తో రోడ్డు పనికి శ్రీకారంచుట్టనున్న ఎంపి

- రూ.3.60 కోట్లతో రోడ్డు పనులకు శ్రీకారం.. ఇదిఒక రికార్డు స్థాయి పని

అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త బ్యూరో



శింగనమల నియోజకవర్గం శింగనమల మండలం తరిమెల గ్రామం నుంచి తాడిపత్రి నియోజకవర్గ పెద్ద వడుగూరు మండలం చిట్టూరు గ్రామానికి( తరిమెల నుంచి చిట్టూరు రోడ్డు)కు మూడు కోట్ల 60 లక్షలతో పనులకు అనంతపురం ఎంపి తలారి రంగయ్య ప్రతిపాదనలు పంపారు. పనులకు త్వరలోనే టెండర్లు పిలిచి ప్రారంభిస్తారు. చుట్టుపక్కల కొన్ని గ్రామాల ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోడ్డు కావడంతో దానిని గమనించిన అనంతపురంపార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య తన నిధులతో మంజూరు చేశారు. ప్రజలు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎంపి ల్యాండ్స్‌కు సంబంధించిన ఇంత పెద్ద పని దేశంలోనే బహుశా ఎక్కడ చేయలేదని ఇది ఒక రికార్డుగా చెప్పుకోవచ్చు.

## ఆడ పిల్లలు ఎందులోనూ తక్కువ కాదని చాటి చెప్పండి

4

02ATP27.qxd:02ATP27.qxd 02/10/22 10:44 PM Page 1



## శ్రీ రాజరాజేశ్వరీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ మహాలక్ష్మి చౌడేశ్వరీదేవి


శ్రీ రాజరాజేశ్వరీదేవి అలంకారంలో శ్రీ మహాలక్ష్మి చౌడేశ్వరీదేవి

**కళ్యాణదుర్గం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** దసరా శర్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల పరిధిలోని మల్లిపల్లిలో కొలువై ఉన్న శ్రీ మహాలక్ష్మి చౌడేశ్వరీదేవి అమ్మవారు శనివారం శ్రీరాజరాజేశ్వరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అలయ ధర్మకర్త ధర్మవరం ఓబలేశు, అలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కండే ప్రకాష్‌బాబుల అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ,ప్రసాద వినియోగం చేసారు. అలాగే పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీలో దేవాలయంలో అమ్మవారు శ్రీ కాత్యాయనిదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. అ సందర్భంగా ద్వాదశ హారతులు, మహామంగళ హారతులు, తీర్థ ప్రసాద వినియోగం చేసారు.

## రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి


ప్రమాదంలో మృతి చెందిన బాలుడు

**హిందూపురం టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** హిందూపురం రూరల్ సంతేబిదనూరు గేటు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇర్ఫాన్ (15) అనే బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హిందూపురం పట్టణంలోని కోట ప్రాంతానికి చెందిన చాంద్‌బాష దంపతుల కుమారుడు ఇర్ఫాన్ తన స్నేహితుడు సుహేల్‌తో కలిసి కర్నాటక రాష్ట్రం గౌరిబిదనూరు నుండి మోటర్‌సైకిల్‌లో హిందూపురం వస్తున్నాడు. మార్గమధ్యంలోని సంతేబిదనూరు గేటు సమీపంలో ఐచర్‌వాహనం ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డ ఇర్ఫాన్ అక్కడికక్కడే మృతి చెందగా అతని స్నేహితుడు సుహేల్ తీవ్రగాయాలతో బయటపడ్డాడు. మృతి చెందిన ఇర్ఫాన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీమహాలక్ష్మి అలంకారంలో ప్రత్యేక పూజలందుకున్న శ్రీ సద్గురు పార్వతీదేవి

**- పీఠాధిపతి శ్రీ మమతమ్మ అమ్మవారి అధ్వర్యంలో దసరా ఉత్సవాలు**


శరన్నవరాత్రి ఉత్సవాల్లో శ్రీ మహాలక్ష్మి అలంకారంలో పూజలు అందుకుంటున్న శక్తి స్వరూపిణి శ్రీ సద్గురు పార్వతీదేవి

**కళ్యాణదుర్గం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** మైసూరు సర్వధర్మ అశ్రమ పీఠాధిపతి శ్రీ మమతమ్మ అమ్మవారి అధ్వర్యంలో పట్టణంలోని శ్రీ అన్వరా నందబాబా అశ్రమంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 6వ రోజున శ్రీ మహాలక్ష్మి అలంకారంలో శక్తిస్వరూపిణీ శ్రీ సద్గురు పార్వతీదేవి ప్రత్యేక పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా సూర్యోదయానంతరం నవరాత్రి దీక్షాపరులు పూజాసామగ్రితో గురుకుటీరంలో పీఠాధిపతి శ్రీ మమతమ్మ అమ్మవారిని అహ్వానించి, ప్రత్యేక వాహనం గురునామస్మరణతో పూజా వేదిక వద్దకు తీసుకువచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన పూజామండలపంలో అసీనులైన పీఠాధిపతి సమక్షంలో ప్రత్యేకంగా రూపొందించిన నవరాత్రి వ్రతపూజావిధానంతో దీక్షాపరులు మంత్రోచ్ఛారణల నడుమ శ్రీమహాలక్ష్మిని పూజించారు. నియమ,నిష్టలతో ఉపవాస వ్రతంతో దీక్షలు చేపట్టిన శిష్యభక్తాదులు ప్రత్యేక పూజా వస్త్రధారణతో సామూహిక నవరాత్రి పూజోత్సవంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి అష్టోత్తర నామావళితో వివిధ పుష్పాలతో పూజలు నిర్వహించారు. అనంతరం మంగళహారతులు ఇచ్చారు. నవరాత్రివ్రత పూజ అనంతరం భక్తితో భజనలు నిర్వహించారు. అనంతరం నియమ,నిష్టలతో దీక్షాపరులకుఅమ్మవారిప్రసాదంఅనంతరంసాత్వికఅహారంతోఅన్నదానం నిర్వహించారు.

## గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు చేసుకోండి

**-ఎన్‌జిఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ**


గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుపై ప్రసంగిస్తున్న ఎన్‌జిఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ

**కళ్యాణదుర్గం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** రానున్న పశ్చిమ జిల్లాల పట్టభద్రుల ఎన్నిక కోసం గ్రాడ్యుయేట్లు అందరూ ఈనెల 1వ తేది నుండి ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఈ ప్రక్రియ కేవలం 7వ తేది వరకూ మాత్రమే సాగుతున్న విషయాన్ని గమనించాలని రాష్ట్ర ఎన్‌జిఓ ఉపాధ్యక్షులు మాధవ పేర్కొన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ విద్యావంతులుగా మన సమస్యల సాధన కోసం శాసనమండలిలో తమ సమస్యలను ప్రస్తావించే వ్యక్తిని ఎన్నుకునేందుకు నిరుద్యోగులు, ఉద్యోగ గ్రాడ్యుయేట్లు అందరూ చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు కోసం ఫారం-18తో పాటు డిగ్రీ ప్రొవిజల్ సర్టిఫికేటు, ఓటరు కార్డు, అధార్‌కార్డు,పోటోలతో సహా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్‌జిఓ అధ్యక్షులు చెన్నారెడ్డి, కార్యదర్శి హరిప్రసాద్‌లు పాల్గొన్నారు.

## మహిసాసుర మర్దినిగా చౌడేశ్వరీదేవి


మహిసాసుర మర్దినిగా చౌడేశ్వరీ అమ్మవారు

**డి.హిరేహాళ్ అక్టోబరు 1 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని పేటలో వెలసిన రామలింగేశ్వర చౌడేశ్వరీదేవి అమ్మవారిని శనివారం మహిసాసుర మర్దినిగా అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. శరన్ నవరాత్రులను పురస్కరించుకుని చౌడేశ్వరీదేవి ఆలయంలోని రామలింగేశ్వర చౌడేశ్వరీదేవిని అర్చకులు ప్రత్యేకాలంకరణలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే అమ్మవారిని పట్టువస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించడంతో మహిసాసుర మర్దిని అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించి తరించారు. భక్తులు అమ్మవారికి సుప్రభాతశేవలు, అభిషేకం, కుంకుమార్చన, పుష్పాభిషేకం లాంటి పూజలు చేయించారు. అర్చకులు అమ్మవారికి మహామంగళారతినిచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు. రోజు రాత్రివేళ అమ్మవారి ఆలయంలో భజనలు తదితర ప్రత్యేక సాంకృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ దేవాంగ సమాజ వై.వీరశేఖరప్ప, వై.చిదానంద, వసంత తెలిపారు.

## వ్యక్తి అరెస్ట్ - 192 మద్యం ప్యాకెట్లు స్వాధీనం

**చిలమత్తూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గోరంట్ల మండలం మల్లాపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 192 మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని ఒక ఆటో స్వాధీనం చేసుకుని అతన్ని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

స్వాధీనం చేసుకున్న మద్యం ప్యాకెట్లు చూపుతున్న ఎస్ఐ →



## సమతుల్య ఆహారంతో ఆరోగ్యం


గరిభణిలకు పోషకావారం కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**డి.హిరేహాళ్ అక్టోబరు 1 ప్రభాతవార్త :** గర్భిణిలు, బాలింతులు, చిన్నారుల్లో సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యం మెరుగా ఉంటుందని ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ భాస్కర్‌బాబు తెలిపారు. ఆయనఈఓపీఆర్డీ బలరాం రావుతో కలసి శనివారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని 7వ అంగన్వాడీ కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో బర్బవతులు, బాలింతలు, చిన్నారులకు పంపిణీ చేస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ అభియాన్ కిట్ల పరిశీలించి ఆ కేంద్రం అంగన్వాడీ కార్యకర్త భాగ్యవతీబాయితో కలసి పంపిణీ చేశారు. కిట్టులో రాగి, జొన్న పిండి, అటుకులు, బెల్లం, ఎండు కర్జూరం, బర్ఫీలు ఉన్నాయని విధిగా వీటిని సమతుల్యంలో ఆహారంగా తీసుకుని తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలన్నారు. తల్లి బిడ్డ సంరక్షణ కోసం మెరుగైన పౌష్ఠికాహారం అందించి ఆరోగ్య పరమైన సమస్యలు రాకుండా ఆరోగ్య వంతమైన సమాజం నిర్మించాలన్న సంకల్పంతో ప్రభత్వం ఈ కిట్లు అంగన్వాడీ కేంద్రం ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు. లబ్ది దారులందరు ఈ పథకంను సద్వినియోగం చేసుకుని తల్లి బిడ్డలు ఆర్యోంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ పథకం ద్వారా బాలామృతం 51 మంది చిన్నారులకు, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ అభియాన్ కిట్లు గర్భవతులు 12 మందికి, బాలింతులు 7 మందికి పంపిణీ చేశారు.


## ప్రమాదబాధితునికి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందచేస్తున్న టిడిపి మండల కన్వీనర్

**లేపాక్షి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** మండలంలోని కొండూరు పంచాయతీ తిమ్మగని పల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదానికి గురైన ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కురుబ తిప్పన్నకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు శనివారం మండల కన్వీనర్ జయప్ప 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రమాదంలో గాయపడ్డ తిప్పన్న ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని ధైర్యంగా వుండాలని టిడిపి పార్టీ మీ కుటుంబానికి అండగా వుంటుందని భవిష్యత్తులో అవసరమైతే మరింత సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండూరు గ్రామ సర్పంచు సిద్ధార్థ, మాజీ సర్పంచు శ్రీరాములు, నాయకులు అశ్వత్థప్ప, ఆదినారాయణ, నర్సప్ప, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేదశ్వరిదేవిగా దుర్గాదేవి అమ్మవారు


శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకారంలో దుర్గాదేవి


ప్రత్యేక అలంకరణలో వీరభద్రస్వామి

**లేపాక్షి, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతిగా నిలిచిన లేపాక్షిలోని శ్రీదుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి దేవాలయ ంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీరాజ రాజేశ్వరిదేవి అలంకరణలో దుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఇఒ నరసింహామూర్తి ఆధ్వర్యంలో రాజరాజేశ్వరిదేవి అలంకరణలో దుర్గాదేవికి విశేష పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాసులు ఆధ్వర్యంలో దుర్గాదేవి, వీరభద్రస్వామికి పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అమ్మవారు, స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్బంగా భక్తులకు లేపాక్షి నవోదయ స్కూల్‌లో మ్యాజిక్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న నరసింహామూర్తి, సావిత్రి దంపతులు, కుమారుడు వెంకటశివ, కోడలు వసంతలు ప్రసాద వితరణ గావించారు. వారికి ఆలయ తరుపున కార్యనిర్వహణాధికారి కృతజ్ఞతలు తెలియచేశారు.

## అనాధగా పడి ఉన్న వృద్ధురాలు .. మానవ విలువలను కాపాడేదెవరు

**- కన్న వారే వదిలి వెళ్లారంటున్న గ్రామస్తులు**


అనాధగా పడి ఉన్న వృద్ధురాలు

**బొమ్మనహాల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉంతకల్లు గ్రామ సమీపంలో గుర్తు తెలియని వృద్ధురాలు బళ్లారి-కణేకల్లు ప్రధాన రహదారి సమీపంలో ఉంది. ఆమె గత 20 రోజుల క్రితం ఏకాదశి దర్శనార్థమై వచ్చి తోటి భక్తులు ఆమెను వదిలి వెళ్లారని స్థానికులు తెలిపారు. కన్నవారే వదిలి వెళ్లినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్త పరిచారు. స్థానికులు వృద్ధురాలిని గుర్తించి ఆహారం, దుప్పటి అందించి ఆదుకున్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షానికి వృద్ధురాలు తడిసి పోయి చలికి వణుకుతూ పాండు రంగ గుడి కట్టపై నుంచి కింద పడి నడవలేని స్థితిలో ఉందని స్థానికులు తెలిపారు. వృద్ధురాలికి సుమారు 80 సంవత్సరాలు ఉంటాయని వారు తెలిపారు. ఐసిడిఎస్ అధికారులు కానీ, వృద్ధాశ్రమం వారు కానీ సహకరించాలని వారు కోరుతున్నారు. ప్రస్తుతం ఆమె మాట్లాడే స్థితిలో లేదని, నడవలేని స్థితిలో సైతం లేదని ఉన్న చోటే ఉండటంతో ఆమె పూర్తి సమాచారం గ్రామస్తులకు ఇవ్వలేని స్థితిలో ఉందన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుని వృద్ధురాలని వృద్ధాశ్రమానికి కానీ పంపాలని స్థానికులు కోరుతున్నారు.

## పట్టభద్రుల ఓటర్‌గా నమోదు చేసుకోండి

**-తేదేపా జిల్లా ఎస్సీ సెల్ అధక్షులు మంజునాథ్**


తహశిల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న తేదేపా నాయకులు

**గుడిబండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవాలని తేదేపా జిల్లా ఎస్సీ అధ్యక్షులు మంజునాథ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ రాష్ట్రఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి ఆదేశాల మేరకు గుడిబండ మండలం తహాశీల్దారు వారి కార్యాలయంలో 9 మంది పట్టభద్రుల ఓటర్‌కార్డు నమోదు కొరకు దరఖాస్తు పత్రాలు సమర్పించడమైందని తెలిపారు. అలాగే అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, మాజీ ఆసుపత్రి కమిటీ చైర్మన్ శివకుమార్, వీరశైవ లింగాయత్ జిల్లా కన్వీనర్ దుర్గేష్, మాజీ సర్పంచు నారాయణప్ప, మాజీ ఎంపిటిసిలు చిగతుర్పి భోజరాజు, నజీర్; మండల కోఆర్డినేటర్ భీమ్‌రాజు, బూతరాజు, మోహన్, శ్రీనివాసులు, నాచేపల్లి గంగాధర్, నరసింహాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ చేయూత చెక్కుల పంపిణీ



**బెళుగుప్ప, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** స్థానిక శ్రీనివాస విద్యానికేతన్ లో మూడో విడత వైఎస్ఆర్ చేయూత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి పెద్దన్న అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, జడ్‌పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మలు పాల్గొన్నారు. జ్యోతిని వెలిగించి మహిళలు జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సాధికారత సిఎం జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. అందుకే సంక్షేమపథకాలను మహిళల పేరుమీదే ఇస్తున్నారన్నారు. మహిళలు చేయూత నిధులను సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధి చెందాలన్నారు. మండలంలో 2,318 మంది లబ్దిదారులకు రూ.4,34కోట్ల మెగా చెక్కును మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో జడ్‌ఫిటిసి మమత,వైఎస్ ఎంపిపి పుష్పావతి, సర్పంచులు రామిరెడ్డి, రమేష్, పురుషోత్తం,రుద్రానంద, మామిళ్ల రోజా, శోభ, నాగవేణి, మారుతమ్మ, ఎంపిటిసిలు వరలక్ష్మి, ఈశ్వరప్ప, శకుంతలాబాయ్, వైఎస్ఆర్ నాయకులు శివలింగ, శ్రీనివాసులు, రామాంజనేయులు,మచ్చన్న రాధాకృష్ణ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## ప్రజా పోరు యాత్ర


ప్రజాపోరు యాత్రలో మాట్లాడుతున్న బిజెపి నేతలు

**బొమ్మనహాళ్, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ, రాయదుర్గం ఇన్‌చార్జ్ జింకల వసుందరి శనివారం ప్రజా పోరు యాత్ర నిర్వహించారు. ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, కురువ హళ్లి గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ అధ్యక్షతన పంచాయితీలకు నిధులు మంజూరు చేసినా ప్రభుత్వం అమలు చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వారి పేరున ప్రజలకు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని వారు ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రజల పక్షాన బిజెపి అండగా ఉంటుందని ప్రజలకు హామి ఇచ్చారు. బిజెపి మండల కన్వీనర్ అంజి, బిజెపిసీనియర్‌నాయకులు తిమ్మారెడ్డి,అంబోజీరావు, బొమ్మనహాల్ తిమ్మప్ప, వెంకటేష్, హీరోజీరావు, హరి ప్రసాద్, శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తీర్చాలి


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచు కరుణాకర్‌గౌడ్

**గుడిబండ, అక్టోబర్ 1 ప్రభాత వార్త :** పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తీర్చాలని జిఎన్ అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా యునైటెడ్ ట్రేడ్ యూనియన్‌సెంటర్ ఆధ్వర్యంలోపారిశుద్ధ్య కార్మికుల మండల స్థాయి బహిరంగ సభ, నిరసన కార్యక్రమాన్ని గుడిబండ మండలంలోని వైఎస్ఆర్ సర్కిల్ వద్ద నిర్వహించారు. తదనంతరం మండల ఈఓఆర్డి నాగరాజునాయక్‌కు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి స్థానిక సర్పంచు కరుణాకర్‌గౌడ్ పంచాయితీ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు జిఎన్ అశోక్, జిల్లా సలహాదారు రాఘవేంద్రలు మాట్లాడుతూ.. సమాజంలోని అందరి అవసరాలు తీరుస్తూ పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు లేకుండా ఒక్కపూటైనా గడవదని అయినప్పటికీ వారి జీవితాలు ఈ రోజు దుర్భర పరిస్థితులలోకి వెళ్తున్నాయని ప్రభుత్వాలు వారి సమస్యలను పట్టించుకోకపోవడమే దానికి కారణమని ,కాబట్టి ఈ రంగంలో నపిచేస్తున్న కార్మికులందరూ ఐక్యమై వారి సమస్యలకై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం, బూట్లు, మాస్కులు, వస్త్రాలు, గ్లౌజులు తదితరాలు అందజేయాలన్నారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ సర్పంచు కరుణాకర్‌గౌడ్, శశికుమార్, మండల నాయకులు రామచంద్రప్ప, సుధాకర్, మంజునాథ్, ఎల్‌కె నరసింహప్ప, మండలంలోని కార్మికులు పాల్గొన్నారు.

## వృద్ధుల కళ్ళలో వెలుగు నింపడమే అవ్వ-తాతల 'కంటి వెలుగ్ను లక్ష్యం

**- నేత్ర వైద్య అధికారి ఉరుకుందప్ప**


కళ్ళను పరీక్షిస్తున్న నేత్ర వైద్య అధికారి ఉరుకుందప్ప

**ధర్మవరం టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** అవ్వ-తాతల కళ్ళలో వెలుగు నింపడమే లక్ష్యంగా 'కంటి వెలుగ్ను పథకాన్ని నిర్వహిస్తున్నామని నేత్ర వైద్య అధికారి ఉరుకుందప్ప తెలిపారు. వృద్ధుల దినోత్సవ సందర్భంగా శనివారం జరిగిన ప్రత్యేక కంటిపరీక్షల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రభుత్వ పథకం నిర్వరామంగా కొనసాగుతుందని తెలిపారు. వృద్ధులకు ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో ఊరూరా సందర్శించి వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహిస్తామని, అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. అర్హులకు ఉచితంగా కంటి అద్దాలు సరఫరా చేస్తామన్నారు. నేత్రదానం మహా దానమని, మరణానంతరం నేత్రదానంచేసి మరో ఇద్దరికి కంటి చూపునుప్రసాదించాలని ఆయన కోరారు. ఇప్పటికే పట్టణంలో నేత్ర దానంపై అవగాహన పెరిగిందని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పలువురు నేత్రదానం చేస్తున్నారని ఆయనహర్షం వ్యక్తం చేశారు. దుర్గానగర్ ఆసుపత్రి డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ కంటి జబ్బులు,వాటి నివారణోపాయాలను వివరించారు. వార్డు కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత భర్త బాలిరెడ్డి మాట్లాడుతూ ఉచితంగా కంటిపరీక్షలు, ఆపరేషన్లు, అద్దాలసరఫరా కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. జాగ్రత్తలు పాటించి కంటి జబ్బులను నివారించవచ్చన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం వృద్ధులకు కంటిపరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది పద్మ, శ్రీదేవిలతో పాటు పలువురు వృద్ధులు పాల్గొన్నారు.

## నేడు కొత్తచెరువులో ఉచిత వైద్య శిబిరం

**కొత్తచెరువు, అక్టోబర్ 01, ప్రభాతవార్త :** రామకృష్ణా ఫౌండేషన్ నారాయణ హృదయం గుండె మరియు మధుమేహ చికిత్సాలయం వారి చే కార్డియాలజీ నిపుణులు డాక్టర్ లక్ష్మినరసింహారెడ్డి ఆద్వర్యంలో మండల కేంద్రమైన కొత్తచెరువులోని ఆదివారం 50వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మవరం రహదారిలోని తన సొంత క్లీనిక్ నందు అక్టోబర్ 02 ఆదివారం గాంధీజయంతిని పురస్కరించుకొని 10 మంది ప్రత్యేక వైద్యనిపుణులతో ఈ ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కావున మండల ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ ఉచిత వైద్యశిబిరానికి పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలియజేశారు.

## నేడు కొత్తచెరువులో ఉచిత వైద్యశిబిరం

**హిందూపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

గాంధీ జయంతి సందర్భంగా రామకృష్ణారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తచెరువులో 50వ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు హిందూపురం నారాయణ హృదయాలయ వైద్యులు డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ వైద్యశిబిరంలో పది మంది వైద్యులు పాల్గొని వివిధ జబ్బులకు పరీక్షలు నిర్వహిస్తారని ప్రజలు ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆలయ అభివృద్ధికి అంజనరెడ్డి కుటుంబసభ్యులు రూ.లక్ష విరాళం


విరాళం మొత్తం అందచేస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, అక్టోబర్ 1 ప్రభాత వార్త :** మండలంలోని సోమఘట్ట పంచాయతీ రొద్దం వారిపల్లి గ్రామంలో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధి కోసం కోడూరు పంచాయతీ మధురేపల్లి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు అంజనరెడ్డి కుటుంబసభ్యులు లక్ష రూపాయల విరాళం మొత్తాన్ని ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ చేతుల మీదుగా శనివారం అందచేశారు. ఇందులో భాగంగా విరాళం మొతాన్ని అంజనరెడ్డితో పాటు ఆయన కుమారులు ప్రసాద్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, కుటుంబసభ్యులు ఆలయ కమిటీ వారికి అందచేశారు. ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ సానె ప్రభాకర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ శెట్టిపల్లి ఎంపిటిసి జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపిటిసి రఘునాథ్‌రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు రమేష్, సర్పంచు జనార్ధన్‌రెడ్డి, గిరిధర్, రాజు, దామోదర్‌రెడ్డి, వైస్‌ఎంపిపి బయప్ప కుమారుడు శ్రీనివాస్, నయీముల్లా, గోవింద్‌రెడ్డి, వెంకట్రామప ్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న దసరా శరన్నవరాత్రి వేడుకలు




వివిధ రూపాల్లో దర్శనమిస్తున్న అమ్మవారు

**ధర్మవరం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు దేవాలయాలలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవ వేడుకలు కమిటీ, దాతలు, భక్తుల సహకారంతో శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా 6వ రోజు దసరా శరన్నవరాత్రులలో భాగంగా బ్రాహ్మణ వీధిలోగల శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి అలంకరణ, అంజుమాన్ సర్కిల్‌లో గల దుర్గమ్మ తల్లి దేవాలయంలో దుర్గాదేవి అలంకరణ, కొత్తపేటలోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణ, శ్రీనివాసనగర్‌లోని లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ నరసింహాస్వామి అలంకరణ, సాలే వీధి అంబా భవాని దేవాలయంలో శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి అలంకరణ, కొత్తపేటలో గల లక్ష్మి నగర్ , అలాగే రాజేంద్రనగర్‌లోని రాజ్యలక్ష్మి చౌడేశ్వరి దేవి గుడిలో మధుర మీనాక్షజ దేవి అలంకరణలను వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో ప్రత్యక అలంకరణలతో ఎంతో శోభాయ మానంగా అలంకరించారు. అలంకరణ దాతలుగా వ్యవహరించిన వారి పేరిట ప్రత్యేక పూజలను, కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నిర్వహించి ఘనంగా సన్మానించారు. దాతలు సహకారంతో ఈ కార్యక్రమాలు నిర్వహించామని ఆయా గుడి కమిటీ చైర్మన్‌లు, సభ్యులు, డైరెక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్‌లు, దాశెట్టి సుబ్రహ్మణ్యం, సిరిపి పర్వతయ్య, మెటికల కుళ్లాయప్ప, చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్, రమేష్‌కుమార్, జింకా రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాసులు, మేటికల కుళ్లాయప్ప, బాబు, ఆలయ ఈవో వెంకటేషులు, కమిటీ సభ్యులు డైరెక్టర్లు అధిక సంఖ్యలో భక్తాదులు, దాతలు పాల్గొన్నారు.

## బిపి మండల్ విగ్రహ దిమ్మెను ధ్వంసం చేయడం దారుణం

**- మాజీ ఎమ్మెల్సీ గుంఉడమల తిప్పేస్వామి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి**


విలేకర్లు సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**మడకశిర టౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** మండల కమిషన్ నివేదిక ద్వారా దేశంలోని కోట్లాది మంది వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లకు మార్గం సుగమం చేసిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిపి మండల్ విగ్రహం ఏర్పాటుకు నిర్మించిన దిమ్మెను గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ వారు కూల్చడం రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బిసిలను ఆత్మగౌరవాన్ని కాలరాయడమేనని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి ఆరోపించారు. ఇది ముమ్మాటికీ దుర్మార్గమైన చర్య అని వారు ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల బహిరంగ స్థలాల్లో వైఎస్ఆర్ విగ్రహాలను నిర్మించడంలో రాని అభ్యంతరాలు బిసి అభ్యున్నతి కోసం కృషి చేసిన బిపి మండల్ విగ్రహ ఏర్పాటు పట్ల చూపుతున్న వివక్షతను వారు ప్రశ్నించారు. మూడేళ్లలో దీవెనలు మూడేళ్లలో రాష్ట్రంలో బిసి నాయకులపై అనేక దాడులు అక్రమ కేసులు నమోదు చేస్తూ బిసి సబ్‌ప్లాన్ కార్పోరేషన్‌కు 30 వేల కోట్లు దారి మళ్లించిడం కూడా బిసిలకు ఈ ప్రభుత్వంలో జరుగుతున్నా అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలోకౌన్సిలర్ నరసింహరాజు, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్ తదితరులు పాల్గొన్నారు.

## మిల్క్ డెయిరీలో ఆకస్మిక తనిఖీలు


పాలను తనిఖీ చేస్తున్న అధికారులు

**ధర్మవరం క్రైం, అక్టోబర్ 1 ప్రభాతవార్త :** మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆదేశాల మేరకు, ధర్మవరం పట్టణంలో శనివారం మాధవనగర్‌లో ఉన్న మహేష్ మిల్క్‌డెయిరీలో పాలు కల్తీ జరుగుతున్నాయని సమాచారం సోషియల్ మీడియాలో ప్రసారమైనమేరకు జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ రామచందర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మహబూబ్ బాషా, శానిటరీ సెక్రెటరీ కిరణ్, మున్సిపల్ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు చేసి ఆవుపాలు, ఏనుముపాలు శాంపిల్స్ తీయడం జరిగింది. తదుపరి చర్య నిమిత్తం ల్యాబోరేటరీకి పంపడమైంది. ఎఫ్ఎస్ఎస్ఎఐ 2006 చట్ట ప్రకారం ఫలితాల మేరకు చట్ట రీత్యా తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు ప్రతి ఆహార పదార్థాలు షాపు, హోటల్ నడుపుతున్న యజమానులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్, ఫుడ్‌లైసెన్స్ తీసుకోవాలని, లేని పక్షంలో 2006 సెక్షన్ 63 ప్రకారం 6 నెలలు జైలు శిక్ష, 5 లక్షల వరకు జరిమానా విధింపబడుతుందని తెలియజేశారు.

03ATP01.qxd:03ATP01.qxd 02/10/22 10:51 PM Page 1



## చైర్మెన్ సార్...నాకు న్యాయం చేయండి

**అనంతపురం అక్టోబర్ 1, ప్రభాతవార్త**



చైర్మెన్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

జూన్ ఆఖర్‌లో జరిగిన బదిలీల్లో తనకు అన్యాయం చేశారని, న్యాయం చేయా లని కోరుతూ సత్యవేడు మాజీ ఎమ్మెల్యే ఇ.యం. సురాజన్ ఆధ్వర్యంలో కొత్త చెరువు బీసీ హాస్టల్ వార్డెన్ సులోచన, ఆమె భర్త శుక్ర వారం ఏపి రాష్ట్ర ఎస్సీ కమి షన్ ఛైర్మెన్ డా.విక్టర్ ప్రసాద్ ను నగరంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో కలిసి కోరింది. మొదట మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అంద జేసి, శాలువాతో సత్కరించి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా వార్డెన్ సులోచన మాట్లాడుతూ...సీనియార్టీ లిస్టులో తాను రెండు స్థానంలో ఉన్నప్పటికీ క్లియర్ వెకెన్సీ ఉన్న అనంతపురం బీసీ బాలికల ప్రీ మెట్రిక్ హాస్టల్‌కు ఆప్షన్ ఇవ్వడం జరిగిందని, అయితే అధికారులు తనను కొత్త చెరువు బీసీ హాస్టల్‌కు బదిలీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని అనంత పురం, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లను కలిసినా న్యాయం న్యాయం జరగలేదని, బీసీ వేల్ఫేర్ అధికారులకు కలిస్తే కలెక్టర్ ఒప్పుకోలేదని చెబుతున్నారని వాపో యింది. ఆఖరికి హైకోర్టుకు వెళ్ళితే తీర్పు ఉత్తర్వులు తనకు అనుకూలంగా వచ్చి నప్పటికీ ఆ ఉత్తర్వులను కూడా అధికారులు అమలు చేయకపోగా పైగా తనకు స్పికింగ్ ఆర్డర్ ఇచ్చారన్నారు. తన సమస్యపై గతంలో రెండు సార్లు తమర్ని కలి శామని గుర్తు చేశారు. తమరి నుంచి వచ్చిన ఆదేశాల ఉత్తర్వులను కూడా అధి కారులు అమలు చేయలేదన్నారు. కావున తాను ఆప్షన్ ఇచ్చిన హాస్టల్ ప్రస్తుతం ఖాళీగానే వుందని, తనకు అదే హాస్టల్‌లో పోస్టింగ్ ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. అలాగే బదిలీల్లో తనకు అన్యాయం జరిగిందని, న్యాయం చేయాలని ప్రస్తుతం పెనుకొండలో పనిచేస్తున్న బీసీ హాస్టల్ వార్డెన్ ఉషరాణి కూడా ఛైర్మెన్‌ను కలిసి వినతిపత్రం అందజేసింది. ఇందుకు ఛైర్మెన్ సాను కూలంగా స్పందించి న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## నరేష్‌రెడ్డి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదకుంటాం

**ఎస్కేయూ, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న యూనివర్సిటీ రెక్టార్

శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం లో మినిమంస్కల్ ఉద్యోగైనటువంటి నరేష్‌రెడ్డి అకస్మాత్తుగా చనిపోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్కేయూ లోని ఈ క్లాస్ రూమ్‌లో శనివారం రెక్టార్ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా రెక్టార్ మాట్లాడుతూ.. నరేష్‌రెడ్డి కుటుంబానికి యూనివర్సిటీ తరుపున అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే ఆ కుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆయన ఆత్మకు శాంతి కలగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ మల్లికార్జునరెడ్డితో పాటు ప్రిన్సిపాల్ బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. అలాగే కాంట్రాక్టు మినిమమ్ స్కేల్ అసోషియేషన్ ప్రెసిడెంట్ ఆదినారాయణరెడ్డి వైస్ ప్రెసిడెంట్ మల్లిరెడ్డి, సెక్రెటరీ మంజునాథ్, టీచింగ్ నాన్ టీచింగ్ హాస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీఐటియు రాష్ట్ర మహా సభలు జయప్రదం చేయండి



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

**అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సిఐటియు 14వ రాష్ట్ర మహా సభలు జయప్రదం చేయాలని, అక్టోబర్ 2న ఆహ్వాన కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం నేతలు పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలో శనివారం జిల్లా మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జిల్లా కార్యాలయం ముందు మున్సిపల్ యూనియన్ 14వ రాష్ట్ర మహా సభలు అనంతపురంలో డిసెంబర్ నెలలో జరపాలని అందుకు ఆహ్వాన కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు నాగమణి, ఎస్.నాగేంద్రకుమార్, మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగభూషణ, సీఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, అధ్యక్షులు గురురాజు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు, మున్సిపల్ యూనియన్ జిల్లా స్తానిక కన్వీనర్ లక్ష్మీనరసమ్మ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవి, మున్సిపల్ యూనియన్ సహాయ కార్యదర్శి ఆదినారాయణ, కమిటీ సభ్యులు ఆది, శేషేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిట్రస్టు ఆధ్వర్యంలో అంతిమ సంస్కారాలు

**అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త బ్యూరో**



అంతిమ సంస్కారాలకై మృతదేహాలను తీసుకెళ్తున్న సాయిట్రస్టు సభ్యులు

సాయిట్రస్టు ఆధ్వర్యంలో వివిధ సందర్భాలలో మృతి చెందినటువంటి ముగ్గురు ఆత్మ బంధువులకు అన్ని తామై అంతిమ సంస్కారాలు నిర్వ హించి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. గత నెల 24న అనారోగ్యంతో మృతి చెందిన చెన్నమ్మ అనేమహిళ, 60 ఏళ్ళ వృద్దుడు డెంగ్యూ జ్వరంకు గురై గత నెల 21 మృతిచెందాడు, అనంతపురం సర్వజన ఆసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి 25న అనారోగ్యంతో మృతి చెందగా వీరి ముగ్గురికి సాయిట్రస్టు తరుపున అంతిమ సంస్కారాలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిట్రస్టు సభ్యులు నారాయణనాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారు శ్రీ సరస్వతి దేవిగా దర్శనం



దుర్గాదేవి శ్రీ సరస్వతి దేవిగా దర్శనం

**ఆత్మకూరు అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పి.యాలేరులో నిర్వహిస్తున్న శరన్నవరాత్రుల సందర్భంగా శనివారం శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆశ్వీయుజ శుక్లపక్షం సప్తమి ఉదయం అమ్మవారికి అభిషేకం, అర్చన, సాయంత్రం శ్రీ సరస్వతి పూజా లలిత సహస్రనామ కుంకుమార్చన తరువాత శ్రీ నాగత్రిసూలపాణి గారిచే ప్రవచనం నిర్వహించామని పూజా కార్యక్రమాల నిర్వహరాలు శ్రీలత అంథోనిరెడ్డి పేర్కొన్నారు. పూజా కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొ న్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## నెంబర్ ప్లేట్లు లేని వాహానాలను సీజ్ చేస్తాం..!

**ఆత్మకూరు ఆక్టోబర్ 1 ప్రభాతవార్త**

ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు నెంబర్ ప్లేటు లేని వాహానాలును నడిపితే సీజ్ చేస్తామని స్థానిక యస్ఐ శ్రీనివాసులు శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తేది నుండి 7వ తేది వరకు కేవలం నెంబర్ ప్లేట్లు లేని వాహానాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రజలు తమ వాహానాలకు నెంబర్ ప్లేట్స్ ఉండాలి. వాహనం నెంబర్ స్పష్టంగా కనిపించే విధంగా నెంబర్ ప్లేట్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచి ంచారు. వాహానాలకు నెంబర్ ప్లేట్స్ పెట్టకపోవడం వలన నేరగాళ్లకు అవకాశం కల్పించిన వారమవుతామని ప్రజలు గుర్తించాలి. నంబర్ ప్లేట్స్ లేకుండా వాహానాలు నడపడం చట్టరీత్యా నేరం ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నాగలగుడ్డం తాండాకు మంచి నీరు అందించండి

**- రాష్ట్రఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్**



జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతున్న రాష్ట్రఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్

**శింగనమల, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామానికి మంచి నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందిపడుతున్నారని, సరఫరా అవుతున్న నీటిలో ఫ్లోరైడ్ అధిక శాతం ఉన్నందున ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ శనివారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని కలిసి వినతిపత్రం అందించారు. ఆయన వెంట గిరిజనప్రజా సమాఖ్య జాతీయ అధ్యక్షులు జి.మల్లికార్జున నాయక్, ఎం.శ్రీనివాసులు నాయక్‌లు ఉన్నారు. వారు గ్రామంలో మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని త్వరితగతిన మంచి నీరు సరఫరా అయ్యేందుకు అధికారులు చర్యలు తీసుకునేలా చూడాలన్నారు. ఇందుకు జిల్లాకలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ జిల్లా అధ్యక్షులు కె.ఆనంద్, రాయలసీమ డివిజన్ అధ్యక్షులు భాస్కర్‌నాయక్, నారాయణస్వామి నాయక్, చిన్న శంకర్, రవికుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆర్‌కె రోజాపై మండి పడ్డ తేదేపా రాష్ట్ర కార్యదర్శి దేవళ్ల మురళీ

**- రానున్న ఎన్నికల్లో వైకాపా చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయం**



మాట్లాడుతున్న తేదేపా నాయకులు

**అనంతపురం అర్బన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

రాబోయే 2024 ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని కార్యదర్శి దేవళ్ల మురళీ అభిప్రాయ పడ్డారు. శనివారం ఆయన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఈయన గత నెల 28, 29 తేదీల్లో వైఎస్ఆర్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ..రాబోయే ఎన్నికల్లో 175కి 175 సీట్లు సాధిస్తామనడం హాస్యాస్పదంగాఉందని పేర్కొన్నారు. ఆయన ముఖంలో ఓడిపోతామన్న భయం ఆవేదన స్పష్టంగా కనపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఏ వర్గానికి సంక్షేమం, అభివృద్ధి పథకాలు అందించారో తెలపాలన్నారు. స్వయంగా మంత్రులు ఏముఖం పెట్టుకుని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనాలో అయోమయంలో ఉన్నారని పేర్కొన్నారు. మంత్రి ఆర్కేరోజాపై తీవ్రస్థాయిలో మండి పడ్డారు. తెలుగు దేశం పార్టీ పదవులు అనుభవించి తల్లిపాలు తాగిరొమ్ము గుద్దిన విధంగా మాట్లాడడం విడ్డూరంగాఉందని ఆనరు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిలా ఉపాధ్యక్షులు కుంచపు వెంకటేష్, అధికార ప్రతినిధి జెర్పిటి పరుశురామ్, జిల్లా ఉపాధ్యక్షులు కుంచపుహరి, పోతుల నరసింహా, మైనార్టీ నాయకుడు జయం బాషా పాల్గొన్నారు.

## ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తాం

**నార్పల రూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



నార్పల సత్యనారాయణరెడ్డిని కలిసిన ముస్లింసోదరులు

మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తామని మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ నార్పల సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డితో పాటు జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ వేదాంతం నాగరత్నమ్మలను కలిశారు. ఈ సందర్భంగా నార్పల సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ నార్పల ముస్లిం సోదరులందరికి మైనార్టీ అభ్యున్నతికి ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలను శిరసావహిస్తూ కులమతాలకు తావు లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఒకటేనన్నారు. ముస్లిం పెద్దలు పలు రకాల సమస్యలైన పాతపోలీసుస్టేషన్ వద్ద వున్న మసీదుకు ప్రహరీగోడ నిర్మాణం చేపట్టాలని, షాదీఖానా వద్ద భోజనశాల నిర్మాణం షెడ్డు, కోటవీధి జామియా మసీదు శిథిలావస్థకు చేరుకుందని దానిని వెంటనే నూతనంగా నిర్మించాలని, ముస్లింలు ఎక్కుగా వున్న కోటవీధిలో మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కటి ఒకటి తరువాత ఒకటి పూర్తి చేస్తామని నార్పల సత్యనారాయణరెడ్డి వారికి హామి ఇచ్చారు. వేదాంతం నాగరత్నమ్మ మాట్లాడుతూ నార్పల సత్యనారాయణరెడ్డి వెన్నంటే ఉన్నంత వరకు నార్పల ప్రజలు హిందూ, ముస్లిం, క్రైస్తవ మతస్తులందరిని సమానంగా చూసుకుంటూ ఎటువంటి సమస్యనైనా నెరవేర్చడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు ఖాదర్‌వలిఖాన్, సప్లయర్ అమీర్‌ఇగ్బాల్ మీరా మోదిన్, దాడితోట చాందు, ముస్లిం పెదలు పాల్గొన్నారు.

## రస్తా విషయంలో ఇరు వర్గాల ఘర్షణ



గాయపడ్డ వైసీపీ కన్వీనర్ నగేష్



గాయపడ్డ టీడీపీ బిసి సెల్ పెద్దన్న

**శింగనమల, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్న జలాలపురంగ్రామంలో ప్రభుత్వం నతనంగా మంజూరుచేసిన సిసి రోడ్డు పనుల సందర్భంగా ఇరు వర్గాలు శుక్రవారం ఘర్షణ పడ్డారు. ఈ దాడిలో వైసీపీ మండలకన్వీనర్ నగేష్, టీడీపీ బిసి సెల్ నాయకుడు పెద్దన్నకు గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత ్తం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు శింగనమల పోలీసులు తెలిపారు.

## నంబర్ ప్లేట్లు లేని వాహానాలను నడిపితే సీజ్ చేస్తాం

**-జిల్లా ఎస్పీ పీక్కరప్ప కాగినెల్లి**

**అనంతపురం క్రైం, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

నంబర్ ప్లేట్లు లేని వాహానాలను నడిపితే సీజ్ చేస్తామని జిలా్ల ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఒక ప్రకటనలో హెచ్చరించారు. శనివారం నుంచి 7వ తేది వరకు కేవలం నెంబర్ ప్లేట్లు లేని వాహానాలపై చర్యలు కోసం జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. నెంబర్‌ప్లేట్లు లేకుండా వాహానాలు నడపడం చట్టరీత్యా నేరం..ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రజలు తమ వాహానాలకు నెంబర్‌ప్లేట్లు ఉండాలి, వాహనం నెంబర్ స్పష్టంగాకనిపించే విధంగా నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వాహానాలకు నెంబర్ ప్లేట్లు పెట్టకపోవడం వలన నేరగాళ్లకు అవకాశం కల్పించిన వారమవుతామని ప్రజలు గుర్తించాలన్నారు.

## బంగారు దుకాణాలపై ఆకస్మిక దాడులు

**అనంతపురం క్రైం, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



తనిఖీలు నిర్వహిస్తున్న లీగల్ మెట్రాలజీ అధికారులు

దసరా పండుగ సందర్భంగా వినియోగదారుల నుంచి అందుతున్న ఫిర్యాదుల మేరకు లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు శనివారం అనంతపురం పట్టణం లోని గాంధీ బజారులోని బంగారు దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడులలో భాగంగా మొత్తం 10 దుకాణాలపై తనిఖీలు జరిపి అందులో 3 దుకాణాలలోని తూనిక యంత్రాలలో లోపాలు ఉన్నందున 3 కేసులు నమోదు చేసి మొత్తం 8 తూనిక యంత్రాలను జప్తు చేయడం జరిగింది. సదరు కేసులకుగాను రూ.50వేల అపరాధ రుసుము విధించడం జరిగింది. ఈ దాడుల్లో అనంతపురం లీగల్ మెట్రాలసీ అసిస్టెంట్ కంట్రోలర్ ఎన్.స్వామి, అనంతపురం లీగల్ మెట్రలజీ ఇన్స్‌పెక్టర్ ఎంఎండి గౌస్, సిబ్బంది పాల్గొన్నారు.

## కరపత్రాలు విడుదల చేసిన ఏపి ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్‌ప్రసాద్

**-ఈ నెల 14న భారీ ర్యాలీని జయప్రదం చేయండి**

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

అనంతపురంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో ఏపి ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ చేతులు మీదుగా కరపత్రాలు విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీలపై దాడులు అరికట్టాలని, 41ఎ సిఆర్పిసి రద్దుచేసి ఎస్సీ, ఎస్టీ కేసుల్లో స్టేషన్ బెయిలు ఇచ్చే విధానాన్ని రద్దు చేయాలని, కౌంటర్ కేసులు అరికట్టాలని వీటిపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ నెల 14న అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి కలెక్టరేట్ వరకు జరుగు భారీ ర్యాలీలో ప్రజలు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ సంఘాలనేతలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా.చెన్నొళ్ల తిరుపాలు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఎస్సీ, ఎస్టీ ఫోరం జిల్లా అధ్యక్షులు నేరమెట్ల ఎల్లన్న, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి అధ్యక్షులు బండారు కుళ్లాయప్ప, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాలపెద్దన్న, రంగాపురం పుల్లప్ప, ఎమ్మార్పిఎస్ రాఘవ, రామాంజినేయులు, ఎస్సీ, ఎస్టీ ఫోరం మండల పక్కీరప్ప పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం.. ప్రాణదాతలవుదాం



రక్తదానం చేస్తున్న దృశ్యం

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఈ రోజు జిల్లా యువజన శాఖ సంక్షేమశాఖ మరియు ఎస్.ఆర్. ఎద్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అనంతపురం నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యువజనశాఖ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భవాని మరియు ఎస్ఆర్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్ మాట్లాడుతూ జాతీయ రక్తదాన దినోత్సవం సందర ్భంగా రక్తదానం చేసిన యువతకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్‌రైట్స్ కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, యోగా గురువు మహేష్, ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నందిత, దివ్యతేజ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కస్సముద్రంలో పంటకోత ప్రయోగం




పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న దృశ్యం

**అమడగూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండలంలోని కస్స ముద్రంలో శనివారం పంటకోత ప్రయోగాన్ని నిర్వహించారు. అనంతరం మహమ్మదాబాద్ రైతు భరోసా కేంద్రంలో జిల్లా వ్యవసాయసలహా బోర్డు చైర్మన్ రమణారెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం వ్యవసాయ మరియు అనుబంధ శాఖలైన ఉద్యాన, పట్టు, పశువైద్య తదితర శాఖలపై చర్చించారు. రైతు భరోసా కేంద్రంలో విత్తనాలు మొదలుకుని పంటలు చేతికి వచ్చి పంట అమ్మే వరకు పూర్తి ప్రక్రియ ఆర్‌బికె ద్వారా చేపట్టడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కేం ద్రాల ద్వారా బ్యాంకింగ్ రంగసేవలను రైతులకు వివరించారు. ఈ క్రాప్ బుకింగ్ పూర్తిచేసి రైతులకు లబ్ధి చేకూర్చాలని ఆయన కోరారు. కన్వీనర్ శేషురెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రం ద్వారా అందే విత్తనాలు, ఎరువులు, డ్రిప్ పరికరాలు తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఒ జ్యోత్స్న, మండల కన్వీనర్ శేషురెడ్డి, సర్పంచు సునీత, సర్పంచు ఎస్.శ్రీధర్‌రెడ్డి, ఎఇఒ షరీఫ్, రైతులు సిబక్తుల్లా, బాష, లక్ష్మీనారాయణరెడ్డి, అన్సర్‌బాష, 9 రైతు భరోసా కేంద్రాల, గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టు సహాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటివైద్యశిబిరం

**పుట్లూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని కందికాపుల గ్రామంలో అనంతపురం ఆశా ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 80 మందికిపైగా వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు ఇచ్చారు. రోగ నిర్ధారణ ఎక్కువగా కనిపించేవారికి తమ ఆసుప త్రిలో చికిత్స చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రసాద్, వాణి పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమం రద్దు

**అనంతపురం క్రైం, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

ఈ నెల 3వ తేదిన సోమవారం రోజు జిల్లాపోలీసు కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గాష్టమి పర్వదినం ఉండటంతో సోమవారం రద్దు చేశామని, ప్రజలు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## టిడిపి కార్యకర్త బైకు ధ్వంసం

**తాడిపత్రిటౌన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**

పట్టణంలోని ఏటిగడ్డపాలెంలో నివాసం వుంటున్న జె.సి అనుచరుడు, పట్టణ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ గండికోట కార్తీక్ ఇంటి ముందు పార్కింగ్ చేసిన బైకుపై గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి దాడి చేసి ధ్వంసం చేశారు. ఈ సందర ్భంగా బాధితుడు కార్తీక్ మాట్లాడుతూ తనకు వ్యక్తిగతంగా ఎవరూ శత్రువులు లేరని, తాను వైకాపా ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా జె.సి ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా పోస్టులు పెట్టినందుకు ఈ దాడి చేసినట్లు తెలిపారు.

## వైసీపీ వర్గీయుల మధ్య ఘర్షణ.. పోలీసుల జోక్యంతో సద్దుమనిగిన వివాదం

**- ఎమ్మెల్యే వద్దకు చేరిన పంచాయతీ**

**పామిడి, అక్టోబర్ 01 ప్రభాతవార్త**

నాడు-నేడు పథకం పనుల విషయంలో ఎంపీపీ, వైసీపీ వర్గీయుల మధ్య ఘర్షన నెలకొనటం పోలీసుల జోక్యంతో వివాదం సద్దుమనిగిన వైనం శుక్రవారం రాత్రి పామిడి పట్టణంలో చోటుచేసుకుంది. స్థానిక అంబేడ్కర్ కాలనీ జడ్పీ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పథకం కింది రూ.16 లక్షల నిధులతో చేపట్టనున్న పనులకు గురువారం వైసీపీ మండల ముఖ్యనేత భూమిపూజ కార్యక్రమం ఆపార్టీ వర్గీయులు, ఎంపీపీ మధ్య ఘర్షణకు దారి తీసినట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా పాఠశాల కమిటీ ఛైర్మెన్ ఆహ్వానం మేరకు వైసీపీ మండల ముఖ్యనేత నాడు-నేడు పనులకు భూమిపూజ చేసినట్లు ఆపార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. వైసీపీ మండల ముఖ్యనేతతో నాడు-నేడు పనులకు భూమిపూజ ఎలా చేయిస్తారని, మీరు ప్రోటోకాల్ ఎందుకు పాటించలేదంటూ ఎంఈఒ, పాఠశాల హెచ్ఎంను ప్రశ్నించిన ఎంపీపీ నేను చెప్పేవరకూ నాడు-నేడు పనులను చేపట్టరాదని పాఠశాల కమిటీ ఛైర్మెన్, సంబందిత కాంట్రాక్టర్‌ను ఆదేశించినట్లు సమాచారం. ఈనేపద్యంలో పట్టణానికి కొంతమంది వైసీపీ వర్గీయులు ఎంపీపీకి ఫోన్ చేసి మనమంతా ఒకటే పార్టీ అని జరిగిన సంఘటనను ఎందుకు సమస్యగా చిత్రీకరిస్తున్నారని అనటంతో ఎంపీపీ, వైసీపీ వర్గీయులు ఫోన్‌లో వాధించుకున్న తదనంతరం ఇరువర్గాలు పెద్దమ్మ దేవాలయం సమీపంలో నువ్వెంత అంటే నువ్వెంత అంటూ ప్రత్యక్షంగా ఘర్షణకు దిగారు. ఈక్రమంలో ఎంపీపీపై వైసీపీ వర్గీయులు, వైసీపీ వర్గీయులపై ఎంపీపీ ఒకరిపై మరొకరు దాడులు చేసుకోగా విషయం తెలుసుకున్న ఎస్ఐ చాంద్‌బాషా సంఘటనా స్థలానికి చేరుకుని ఎంపీపీతో పాటు వైసీపీ వర్గీయులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడ కూడా ఎంపీపీ, వైసీపీ వర్గీయులు ఒకరిపై మరొకరు ఆరోపణలు సందించుకోవటం సిఐ ఈరన్న ఇరువర్గాలకు సర్దిచెప్పటంతో వారి మధ్య వివాదం సద్దుమనిగింది. ఈమద్యకాలంలో ఇక ్కడ జరుగుతున్న వైసీపీ కార్యక్రమాల్లో ఆపార్టీ నాయకుల మద్య గ్రూపు రాజకీయాలు బహిర్గతం అవుతుండగా ప్రస్తుతం జరిగిన ఘర్షణలో ఒకరిపై మరొకరు దాడులు చేసుకునేంత పరిస్థితులు దాపురించి పోలీస్‌స్టేషన్ వరకూ వెళ ్ళటం అధికారపార్టీకి తలవంపులు తెచ్చేవిధంగా తయారైందన్నది పలువురి వాధన. విషయం తెలుసుకున్న గుంతకల్లు ఎమ్మెల్యే ఎంపీపీతో పాటు వైసీపీ వర్గీయులను తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని చర్చిస్తుండటం గమనించదగ్గ విషయం.

## ఘర్షణలో గాయపడిన బిసి సెల్ కార్యదర్శి

**అనంతపురం అర్బన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



పెద్దన్నను పరామర్శిస్తున్న టీడీపీ నేతలు

శింగనమల నియోజకవర్గం చిన్న జలాలపురం గ్రామంలో రోడ్డు విషయంలో ఘర్షణలో గాయపడిన తెలుగు దేశం పార్టీ బిసి సెల్ అనంతపురం పార్లమెంట్ కార్యదర్శి కొయ్యగూర్ల పెద్దన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయంతెలుసుకున్న తెలుగు దేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతనిధి దలవాయి వెంకట నారాయణ, టిడిపి బిసి సెల్ రా ష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మేదర చంద్రశేఖర్, టిడిపి బిసి సెల్ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతుల లక్ష్మి నరసింహులు, నగర అధ్యక్షులు గోపాల్‌గౌడ్ తదితరులు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ. అటువంటిపార్టీలో పనిచేస్తూ రోడ్డు నిర్మాణం సక్రమంగా చేపట్టాలని కోరినందుకు అధికార పార్టీ వారు ఇలా భౌతిక దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. ఇటువంటికవ్వింపు చర్యలు ఉపక్రమించడం సరికాదన్నారు. అధికారం ఎప్పుడూ శాశ్వితం కాదని గుర్తు పెట్టుకోవాలన్నారు. తెలుగు దేశం పార్టీ బిసి సెల్ కొయ్యగూర్ల పెద్దన్నకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

## పెద్దన్నను పరామర్శించిన బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



పెద్దన్నను పరామర్శిస్తున్న బండారు శ్రావణిశ్రీ

మండల పరిధిలోని చిన్న జలాల పురం గ్రామంలో ఘర్షణలో గాయపడ్డ టీడీపీ బిసి సెల్ నాయకులు పెద్దన్నను టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ బండారు శ్రావణిశ్రీ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆమె వెంట టీడీపీ నాయకులు మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, చిదానందనాయుడు, మాజీ మండల కన్వీనర్ చిదంబర దొర, బోయ సత్యనారాయణ, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నగేష్‌ను పరామర్శించిన ఆలూరు రమణారెడ్డి

**శింగనమల, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



నగేష్‌ను పరామర్శిస్తున్న ఆలూరు రమణారెడ్డి

మండల పరిధి లోని చిన్న జలాల పురం గ్రామంలో శనివారం జరిగిన ఘర్షణలో గాయపడ్డ వైకాపా మండల కన్వీనర్ నగేష్‌ను వైకాపా నాయకులు ఆలూరురమణారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట వైకాపా నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, నరసాపురం భాస్కర్‌రెడ్డి, రమణ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దన్నను పరామర్శించిన ఎంఎస్ రాజు

**శింగనమల, అక్టోబర్ 1 ప్రభాతవార్త**



పెద్దన్నను పరామర్శిస్తున్న ఎంఎస్ రాజు

మండల పరిధిలోని చిన్న జలాల పురం గ్రామంలో ఘర్షణలో గాయపడ్డ టీడీపీ బిసి సెల్ పెద్దన్నను అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఫోన్‌లో పరామర్శించారు. అదే విధంగా శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో టీడీపీ రాష్ట్రఎస్సీ సెల్ ఎంఎస్.రాజు, అనంతపురం తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి దేగలకృష్ణమూర్తి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, వెంకటేష్, నాగముని, ఎస్టీ సెల్ నాయకులు సాకే అనిల్‌కుమార్, జిల్లా టీడీపీ నాయకులు పర్వతనేని శ్రీధర్‌బాబు, చంద్రాయుడు, మాసుల్ చంద్ర, ఫక్రుద్దీన్, శీనానాయక్, సుదర్శన్‌నాయక్, దండు విజయ్, చిరంజీవి, ఎరిస్వామి, ఓబులపతి, శివయ్య, దేగల శీన తదితరులు ఉన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరం

**ఆత్మకూరు అక్టోబర్ 1 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన ఆత్మకూరులో కిమ్-సవేరా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత గుండె వైద్యశిభిరం ఏర్పాటుచేసినట్లు గూలి కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరులో యాలేరు రోడ్డుకు గల ప్రభుత్వ పాఠశాలల్లో వైద్యశిబిరం ఏర్పాటుచేశామని, కావున మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైద్యపరీక్షల్లో గుండెకు సంబందించిన వ్యాధులు ఉన్నాయని తెలిస్తే కిమ్‌సవేరా ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని పేర్కొన్నారు.

04ATP13.qxd:04ATP13.qxd 02/10/22 10:41 PM Page 1



# వెంకటరంగారెడ్డి వైకుంఠ సమారాధనలో పలువురు నేతల నివాళి





వెంకటరంగారెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి డాక్టర్ శ్రీనివాసమూర్తి



వెంకటరంగారెడ్డి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న జడ్పిటీసి అనంతరాజు

**మడకశిర అక్టోబర్ 01 ప్రభాతవార్త;**
మండలపరిధిలోని వైబిహళ్ళి గ్రామానికి చెందిన మాజీ జడ్పిటీసి వైకాపా నాయకుడు కరుణాకర్‌రెడ్డి కుమారుడు వెంకటరంగారెడ్డి వైకుంఠసమారాధనలో పలు పార్టీలకు చెందిన నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. గత నెల 20వతేది గుండెపోటుతో మ ృతి చెందిన వెంకటరంగారెడ్డి వైకుంఠసమారాధన శనివారం వైబిహళ్ళిలో జరిగింది. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి, తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే వైటి.ప్రభాకర్‌రెడ్డి, తేదేపా రాష్ట్ర కార్యదర్శి మాజీ జడ్పిటీసి డాక్టర్ శ్రీనివాసమూర్తి, రోళ్ళ జడ్పిటీసి అనంతరాజు, వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైసి.గోవర్ధన్‌రెడ్డి, కల్లుమరి సర్పంచ్ నాగరాజు, లాయర్ రంగనాథ్, బుళ్ళసముద్రం సర్పంచ్ సత్యనారాయణ, ఉపాధ్యాయుడు రవి, భీమరాజు, వెంకటాద్రి, రామక ృష్ణప్ప, జయసింహా పాల్గొని వెంకటరంగారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి



స్థలం మ్యాప్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

**యాడికి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**
మండలంలోని రాయలచెరువు గ్రామంలో పలు ప్రభుత్వ స్థలాలను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శనివారం పరిశీలించారు. బస్టాండ్ వద్ద విలువైన స్థలంను పరిశీలిస్తూ ఆక్రమణకు గురికాకుండా సర్వే చేసి హద్దులు వేయాలని తహశీల్దార్ అలెగ్జాండర్‌ను ఆదేశించారు. అలాగే మురుగునీటి వెళ్లేలా కాలువ నిర్మాణం చేయాలని కార్యదర్శి అరుణ్‌కుమార్‌ను ఆదేశించారు. అలాగే సులభ్‌కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తీసుకరావాలన్నారు. మరుగుదొడ్ల వద్ద కొంత స్థలం టిడిపి వారు కబ్జా చేశారని ఎమ్మెల్యేకు శివ ఫిర్యాదు చేశాడు. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు భోగాతి బ్రహ్మానందరెడ్డి, తలారి నాగేష్, తూట్రాళ్లపల్లి సర్పంచు సంజీవరాయుడు, తదితరులు వున్నారు.

# రహదారి విస్తరణ భూములను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



రహదారి విస్తరణకు కోల్పోయే భూములను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

**బత్తలపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త**
మండలకేంద్రం నుండి ముదిగుబ్బ వరకు విస్తరణ చేయనున్న జాతీయ రహదారికి కోల్పతున్న భూములను జాయింట్ కలెక్టర్ చేతన్ పరిశీలించారు. శనివారం బత్తలపల్లికి చేరుకున్న ఆయన కదిరి రోడ్డులోని పెట్రోలు బంకు నుండి ముదిగుబ్బ వరకు చేపట్టబోయే రహదారి విస్తరణకు ఏఏ భూమి ఎంత కోల్పోయేది పరిశీలించారు. అదేవిధంగా బైపాస్ రోడ్డు ఎక్కడ నుండి జాతీయ రహదారికి కలిసేది తహశీల్దార్ యుగేటవ్వరీదేవిని అడిగి తెలుసుకున్నారు. విస్తరణ కోసం ప్రభుత్వం విడుదల చేసిన 3డి రిపోర్ట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్డీఓ తిప్పేనాయక్, డిఐ మురళి, హైవే అధికారులు, సర్వేయర్లు, విఆర్‌ఓలు భరద్వాజనాయుడు, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

# జాతీయ పోటీలకు తరలివెళ్లిన సెపక్‌తక్రా రాష్ట్ర బాల, బాలికల జట్లు

## -3 నుంచి కర్నాటక రాష్ట్ర బెల్గాం మండలం చంద్రగిరిలో 25వ జాతీయ పోటీలు



సెపక్‌తక్రా రాష్ట్ర బాల, బాలికల జట్లతో అసోసియేషన్ బాధ్యులు, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

**ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త**
ఈనెల 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరుగనున్న సెపక్‌తక్రా 25వ సబ్ జూనియర్స్ జాతీయ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాల, బాలికల జట్లు శనివారం ఉరవకొండ నుండి తరలివెళ్లాయి. గత నెల 28వ తేదీ నుండి రాష్ట్ర జట్లకు ఉరవకొండలో శిక్షణ కొనసాగగా శనివారం సాయంత్రం స్థానిక లయన్స్‌క్లబ్ స్టడీ, యోగ కేంద్రంలో సెపక్‌తక్రా అసోసియేషన్ జిల్లా ఛైర్మెన్ సప్తగిరి మల్లికార్జున అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి డీఎస్‌డీఓ రమణ, సెపక్‌తక్రా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు ఎం.ఎన్.షాహీన్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు మోరార్జీయాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, కోశాధికారి ముస్తఫా కమల్‌బాష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా బాల బాలికల జట్లకు లక్ష రూపాయలు విలువ చేసే స్పోర్ట్స్ కిట్లను రాష్ట్ర అసోసియేషన్ తరపున అందజేశారు. కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ జాతీయ పోటీల్లో ప్రతి ఒక్కరూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచి రాష్ట్ర కీర్తిప్రతిష్టలను మరింత ఇనుమడింపజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలుర జట్టు శిక్షకులు యం.పవన్‌కుమార్, ఇ.శ్రీనివాస, మేనేజర్ మారుతీప్రసాద్, బాలికల జట్టు శిక్షకులు బి.శ్రీనివాసులు, సి.మారుతీప్రసాద్, మేనేజర్ డి.రవిప్రసాద్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు బి.లక్ష్మినారాయణ, టి.గణేష్‌బాబు, జి.కె.శ్రీధర్, సి.నాగేశ్వరరావు, యేళ్ల ప్రభాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర బాలుర జట్టు:** జాతీయ పోటీలకు వెళ్లిన రాష్ట్ర బాలుర జట్టులో కార్తీక్, విశ్వ, చరణ్ (పశ్చిమ గోదావరి), సంతోష్ (నెల్లూరు), మణికాంత్ (కర్నూల్), వరుణ్, మోసెస్ (అనంతపురం), గుణశేఖర్ (ప్రకాశం), కె.గుణశేఖర్, అభి (శ్రీకాకుళం), జోగేంద్ర (కర్నూల్), నవీన్ (విజయనగరం), సాయి (క్రిష్ణ), మనీష్ (కడప), రోషన్ (చిత్తూరు) ఉన్నారు.

**రాష్ట్ర బాలికల జట్టు:** జాతీయ పోటీలకు వెళ్లిన రాష్ట్ర బాలికల జట్టులో తేజ, రమ్య, మానస (అనంతపురం), శిరీష, గీతిక (పశ్చిమ గోదావరి), ప్రహర్షిని, బ్రామణి (ప్రకాశం), శ్రవంతి, సంకీర్తన (నెల్లూరు), స్వాతి (విజయవాడ), దీక్షిత (కడప), ధరణి (విజయనగర ం), మాధురి (క్రిష్ణ, శరణ్య (శ్రీకాకుళం) ఉన్నారు.

# ఆడ పిల్లలు ఎందులోనూ తక్కువ కాదని చాటి చెప్పండి

## - జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

**అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త బ్యూరో**
జిల్లాలో లింగ నిష్పత్తి పెంచేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఎ ౖ ద ్ య శా ఖ అ ధి కా ర ు ల న ు ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఆడ పిల్లలు ఎవరికీ ఎందులోనూ తక్కువ కాదు అని చైతన్య పరిచేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఆడ పిల్లల విద్య, ఆరోగ్యం, నైపుణ్య పెంపుదల కోసం ప్రవేశ పెట్టిన పథకాల గురించి వివరించాలన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి లింగ నిర్ధారణ నివారణ చట్టంపై జిల్లా స్థాయి సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. లింగ నిష్పత్తి ఆందోళనకర స్థితిలో ఉన్న మండలాల్లో స్కానింగ్ సెంటర్లపై నిఘా పెంచాలన్నారు. ఎప్పటికప్పుడు డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలన్నారు. గర్భ నిరోధక మాత్రలు, వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకపోయినా అమ్మడం నేరమని మందుల షాపుల నిర్వాహకులకు స్పష్టం చేయాలన్నారు. ప్రతి వైద్యాధికారి తమకు నిర్దేశించిన డెకాయ్ ఆపరేషన్ల లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు.

# ప్రతి విద్యార్థి ఉద్యోగాలను సృష్టించే స్థాయికి వెళ్లాలి

## - జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్



విద్యార్థులతో జెఎన్‌టియు విసి రంగ జనార్దన్

**అనంతపురం సిటీ, అక్టోబర్ 1 ప్రభాతవార్త**
ప్రతి విద్యార్థి ఉద్యోగం కోసం కాకుండా ఉద్యోగాలను సృష్టించే విధంగా ఆలోచనలతో ముందుకు వెళ్లి ఉన్నత స్థాయికి చేరాలని జెఎన్‌టియు విసి రంగ జనార్ధన్ సూచించారు. జెఎన్‌టియుఎలోని ఎంబిఎ విభాగంలో శనివారం ఫేర్‌వెల్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విసి రంగ జనార్ధన్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. కమ్యునికేషన్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు విద్యార్థులకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ శశిధర్ మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో పోటీ తత్వాన్ని ఎదుర్కొగల శక్తి సామర్థ్యాలు కలిగిఉండాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని సూచించారు. ఎంబిఎ విభాగాధిపతి డా.నారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఎందరో సీనియర్ విద్యార్థులు ప్రఖ్యాత కంపెనీలలో ఉద్యోగాలు పొందడం హర్షించ దగ్గ విషయమని కొనియాడారు. జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థుల నుంచి సూచనలు, సలహాలు పొంది విభాగపు పురోగతికి దోహద పడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంప్రదాయ, సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మన్న, బసయ్య, జయరామిరెడ్డి, విశ్వనాథ్, శ్రీలత, వరలక్ష్మి, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి ల్యాండ్స్‌కి సంబంధించి ఇంజనీర్లతో సమావేశం



**అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త బ్యూరో**
అనంతపురం ఎంపి తలారి రంగయ్య జిల్లా కేంద్రంలోని చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ కార్యాలయంలో అనంతపురం జిల్లా వివిధ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో ఎంపి ల్యాండ్స్‌కి సంబంధించి సమావేశాన్ని నిర్వహించారు.

సత్కరిస్తున్న ఇంజనీరింగ్ అధికారులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి తలారి రంగయ్య

# మహాలక్ష్మి అలంకారంలో మల్లాలమ్మ



**గోరంట్ల, అక్టోబర్ 1 ప్రభాతవార్త**
పట్టణంలోని చిత్రావతి నది ఒడ్డున వున్న మల్లాలమ్మ ఆలయంలో దసరా పండుగ నేపథ్యంలో మల్లాలమ్మను మహాలక్ష్మి అలంకరణలో ముస్తాబు చేశారు. శరన్నవరా త్రుల వేడుకల్లో భాగంగా ప్రతి రోజు ఒక అలంకర ణలో అమ్మవారిని ముస్తాబు చేస్తూ వైభవంగా ఆలయ నిర్వాహకులు వేడుకలు నిర్వహిస్తున్నారు.

మహాలక్ష్మీ అలంకారంలో మల్లాలమ్మ

# 98.5 శాతం హామీలను అమలు చేసిన ఘనత ఒక్క జగన్‌దే...

## - గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే



ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**నంబులపూలకుంట, అక్టోబర్ 01, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా మండల పరిధిలోని ఎదురుదొన గ్రామ సచివాలయం, తిమ్మమ్మమర్రిమాను గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి నిర్వహించడం జరిగింది. మొదట గా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సిద్దారెడ్డిని పూల మాలలు, మంగళహారుతలతో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి గడపకు వెళ్ళి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలు మరియు గ్రామంలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యలను ఎక్కడిక్కమే పరిష్కరిస్తూ, పరిష్కారం కాని సమస్యలును సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యలు పరిష్కరించే విధంగా ఆదేశాలు జారీచేశారు. ముఖ్యమంత్రి గ్రామంలోఅక్కడక్కడ మిగిలి పోయిన సిసి రోడ్లు మరియు డ్రైన్‌లను వేయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత ఇంజనీర్ అసిస్టెంట్‌తో మాట్లాడి నివేధికలు సిద్ధం చేసి తమ కార్యాలయానికి తీసుకురావాలని ఆదేశించారు. విద్యుత్ పోల్ అడిషనల్‌గా కావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపో గా సంబంధిత విధ్యుత్ అధికారితో మాట్లాడి ఒక విధ్యు త్ పోల్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి ఆదేశానుసారం నేడు ఎదురైన గ్రామ సచివాల య పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమా న్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా కూడా చేయని అభివృద్ధి ఆంధ్రప్రదేశ్‌లోనే జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించారన్నారు. అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అర్హత కలిగిన ప్రతి లబ్దిదారునికి సంక్షమ పథకాలు అందజేస్తున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి నిజమైన లబ్దిదారుడిని ఎంపిక చేసి లబ్దిదారుని ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మూడు సంవత్సరాల వ్యవధిలోనే 98.5శాతం హామీలను అమలుపరిచారన్నారు. ప్రజలందరి కోసం అనేకమైన కార్యక్రమాలు చేపట్టిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలందరి తరుపున ధన్యవాధాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాము, జెడ్పిటిసి శ్రీదేవి బాలకృష్ణనాయుడు, తహసిల్దార్, ఈఓఆర్‌డి, అగ్రికల్చర్ ఏఓ, సర్పంచ్‌లు విష్ణుమూర్తి, మునీశ్వర్ నాయుడు, తిరుమలప్పనాయుడు, డీలర్ లక్ష్మీనారాయణరెడ్డి, సాంభ, కేశవ, వేణు యాదవ్, సిద్దారెడ్డి, పురుషోత్తంరెడ్డి, అంజినప్ప, ఆదెప్పనాయుడు, గంగిరెడ్డి, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలాలు ప్రతి గడపకూ చేరుస్తాం

## - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



గడపగడపలో ప్రజల సమస్యలు తెలసుకుంటున్న ఎమ్మెల్యే

**ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :**
రాష్ట్రంలోని ప్రతి గడపకూ అభివృద్ధి ఫలాలను చేర్చడమే లక్ష్యంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగానే గడపగడపకు మనప్రభుత వ్ం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో ప్రజలకు ఎవైనా కారణాలతో సంక్షేమ ఫలాలు అందని వారిని గుర్తించి సంక్షేమ ఫలాలు అందేలా చేసేందుకు సిఎం జగన్ గడపగడపకు మనప్రభుత్వం బృహత్తర కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. మండలంలోని సున్నంపల్లి పంచాయితీ మజరా గ్రామాలు నందివారిపల్లి, వంచిరెడ్డిపల్లి ఎసీ ్స, బిసి కాలనీల్లో ఎమ్మెల్యే శనివారం పర్యటించారు. ప్రతి గడపను సందర్శించి సంక్షేమ ఫలాలు అందుతున్నాయా లేదానని ఆరా తీశారు. ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకువచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తగు చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి తుమ్మల పర్వీన్‌భాను, జడ్పిటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఓ పోలప్ప, కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ గోవిందు, ఎంపిటిసి గంగులప్ప, వైసిపి నాయకులు రామసుబ్బారెడ్డి, లక్ష్మిరెడ్డి, తుమ్మల షామీర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

# మహిళల మొహాలల్లో మోము!

## - చేయాత కార్యక్రమంలో ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి,ఎంపి గోరంట్ల మాదవ్



మహిళలకు వైయస్సార్ చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి,ఎంపి గోరంట్ల మాదవ్

**తలుపుల,అక్టోబర్01, ప్రభాతవార్త:**
నవరత్నాల్లో బాగంగా జగనన్న నెలకో పథకం అమలు చేస్తూమహి ళల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుడం టంతో మహిళలల మొహాల్లో మోము కన్పిస్తున్నదని ఎమ్మెల్యే పి,వి.సిద్దా రెడ్డి, ఎంపి గోరంట్ల మాదవ్ పేర్కొ న్నారు.శనివారం మండలకేంద్రంలోని వెలుగు జీవనజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో మహిళల వైయస్సా ర్ చేయూత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మహిళల సాధికారతే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు.గత ప్రభుత్వంలో చంద్రబాబు ఐదేళ్ళకాలంలో 5 0వేల కోట్లు ఖర్చు పెడితే మన ముఖ్యమంత్రి ఈ మూడేళ్ళలో 2లక్షల కోట్లు వివిద పథకాల ద్వారా మహిళలకు జమ చేశారన్నారు. రైతులు,విధ్యార్థులు,నిరుద్యోగులు,అక్కా చెల్లమ్మలను మోసం చేసిన చరిత్ర చంద్రబాబుదని తెలిపారు.చంద్ర బాబు ఎగ్గొట్టిన అప్పులు,బకాయిలను ఈ రోజు జగనన్న కడుతున్నారన్నారు.జగనన్న ప్రభుత్వం యస్‌సి,యస్‌టి, బిసి,వర్గాల 26లక్షల మంది మహిళలకు సంవత్స రానికి రూ.18,వేల 700రుపాయల నగదు సహాయం అందిస్తున్నామన్నారు.నాలుగు సంవత్స రాలకు మొఉత్తంగా రూ.75వేల రుపాయల లబ్ది చేకూరింద న్నారు.అనంతరం మహిళలకు వైయస్సా ర్ చేయూత చెక్కును అందచేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపతానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు యంపిపి రఫినాయక్,తలుపుల సర్పంచ్ శ్రీలత,ఉప సర్పంచ్ డి,కె.బాబు,వైస్ యంపిపి ఓబుళేశ్వరి మాజీ సర్పంచులు సూర్యనారాయణరెడ్డి, పురుషోత్తంరెడ్డి,ఫయాజ్‌అహ్మద్,మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ రామక్రిష్ణారెడ్డి,మౌళా,ప్రభు,గోపాల్‌రెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి అరాచక పాలనతో రాష్ట్ర అభివృద్ధి శూన్యం

## -బిజెపిమాజీఎమ్మెల్యే పార్థసారథి



బహిరంగ సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

**కొత్తచెరువు, అక్టోబర్ 01, ప్రభాతవార్త**
రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అధికారంచేపట్టి మూడు సంవత్స రాలు అవుతున్నా అవినీతి ఆరోపణలు విపరీతమై అప్పులతో రాష్ట్రం అంధకారమైందని బిజెపి మాజీ ఎమ్మెల్యే పార్థసారథి తెలియజేశారు. రాష్ట్ర భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు సోమూ వీర్రాజు ఆదేశాలమేరకు పుట్టపర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్, బిజెపి మహిళామోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుమతి సురతాని ఆధ్వర్యంలో శనివారం ప్రజా పోరు యాత్ర నిర్వహిస్తు న్నామన్నారు. ఈయాత్ర శనివారం కొత్తచెరువు మండల కేంద్రానికిచేరిన సందర్భంగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి మాజీఎమ్మెల్యేపార్థసారథి పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలో అవినీతి అరాచకాలు పెరిగిపో యాయని ఎండగట్టారు. పాదయాత్రలో ఇచ్చినహామీల ను తుంగలోకి తొక్కి మద్యపాన నిషేధం అమలు చేస్తానని చెప్పి, మద్యంను తయారుచేసి ప్రజల ఆరోగ్యాన్ని సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. అధికారం చేపట్టి మూడు సంవత్స రాలైనా ఒక్కజాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయలేదని, అనేక మంది నిరుద్యోగుల జీవితాలను దుర్భరం చేశారన్నారు. దేశంలో ఎక్కడా ఆరోపణలు లేని ఏకైక వ్యక్తి ప్రధాన మంత్రి నరేంద్రమోడి అని, ముందుచూపు, సుదీర్ఘ అనుభవంతో ఆయన నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి చెందుతున్నదన్నారు. రాష్ట్రంలో కుటుంబాల పాలన పార్టీలైన తెలుగుదేవం, వైసిపిలు ఉన్నంతవరకు రాష్ట్ర అభివృద్ధి శూన్యమని, భారతీయ జనతాపార్టీలోనే రాష్ట్ర అభివృద్ధి ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయుడు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండమరాజు, రాష్ట్ర బిజెపి నాయకులు తలమర్ల హనుమంత రెడ్డి, బిజెపి నాయకులు జ్యోతి ప్రసాద్, కొత్తచెరువు మండల కన్వీనర్ హోటల్ నాయుడు, బుక్కపట్నం మండల కన్వీనర్ శేషాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.